క్లుప్తంగా

టైర్ల పరిశ్రమపై చర్య తీసుకోవాలి



వినతిపత్రం అందజేస్తున్న రైతులు

బీబీనగర్: మండలంలోని రాయరావుపేట గ్రామంలో పంట పొలాలకు దగ్గరగా ఉన్న టైర్ల తయారీ పరిశ్రమపై చర్య తీసుకోవాలని కోరుతూ ఆ గ్రామ రైతులు మంగళవారం పంచాయతీ కార్యదర్శి స్వప్నకు వినతి పత్రం అందజేశారు. పరిశ్రమలోని టైర్లను కరగపెట్టే క్రమంలో భరించలేని దుర్వాసనతో పాటు కాలుష్యం వెదజల్లుతుండడంతో పంట పొలాలు గడ్డి నల్లబడుతుండడంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు వినతి పత్రంలో పేర్కొన్నారు.

భీమలింగం కత్వకు నూతన గేట్లు ఏర్పాటు



నూతనంగా ఏర్పాటు చేసిన గేట్లు

వలిగొండ : మండలంలోని సంగం వద్ద మూసీ వంతెనకు గల భీమలింగం కత్వకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన సొంత నిధులతో మంగళవారం నూతన గేట్లు ఏర్పాటు చేయించారు. నూతన గేట్లు ఏర్పాటు చేయించడంపై పలువురు రైతులు హర్షం వ్యక్తం చేశారు.

లో ఓల్టేజ్ సమస్య పరిష్కరించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భువనగిరి రూరల్ : మండలంలోని అనాజీపురం గ్రామంలో నెలకొన్న విద్యుత్ లో ఓల్టేజీ, లూజ్‌లైన్ సమస్యను పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ అన్నారు. మంగళవారం అనాజీపురం సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో విద్యుత్ డీఈ మల్లికార్జునకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం పాల్గొన్నారు.

జూన్ 1న మత్స్యగిరిలో ప్రత్యేక పూజలు

వలిగొండ : జూన్ 1న మండలంలోని వెంకటాపురంలో గల శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి మోహన్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంజనేయ స్వామికి 108 కలశాలతో అభిషేకం, నాగవల్లి దళార్చన (ఆకుపూజ), అష్టోత్తరం, సింధూరార్చన. పల్లకీ సేవ, మహా నివేదన, మంగళ హారతి నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

గడ్డికట్టలు దగ్ధం

వలిగొండ : మండలంలోని వెల్వర్తి గ్రామంలో గడ్డి కట్టలు దగ్ధమైన సంఘటన మంగళవారం జరిగింది. వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బాబురావు తన వ్యవసాయ క్షేత్రంలో గల కొట్టంలో గడ్డి కట్టలను నిల్వ ఉంచాడు. కాగా గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం సాయంత్రం గడ్డి కట్టలకు నిప్పుపెట్టారు. దీంతో గడ్డికట్టలు పూర్తిగా దగ్ధమవ్వడంతో పాటు కొట్టం పాక్షికంగా దెబ్బతిన్నట్లు బాధిత రైతు వాపోయాడు.

తాగునీరు వృథా



మినీట్యాంకు నుంచి వృథాగా పోతున్న తాగునీరు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని మాధవరెడ్డి చౌరస్తాలో సమీపంలో ఉన్న తాగునీరు వృథాగా పోతున్న పట్టించుకునేనాథుడే లేడు. మాధవరెడ్డి చౌరస్తాలో మినీవాటర్ ట్యాంకు శిథిలావస్థకు చేరింది. దీంతో ట్యాంకు పై భాగం పగుళ్లు ఏర్పడడంతో పగుళ్ల, పైపులనుంచి తాగునీరు వృథాగా పోతుంది. ట్యాంకు నల్లాలకు ఆన్ ఆఫ్‌లు లేకపోవడంతో చాలా కాలంగా నీరు వృథాగా పోతున్న ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటిని వృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

అస్తవ్యస్తంగా డ్రెయినేజీల నిర్మాణం

- రూ.2.40 కోట్ల నిధులు కేటాయింపు
- పలుచోట్ల అసంపూర్తిగా పనులు
- ఇబ్బందులు పడుతున్న పట్టణ ప్రజలు

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా చేపట్టిన డ్రెయినేజీల నిర్మాణం అస్తవ్యస్తంగా మారింది. మోత్కూరు మున్సిపాలిటీలో డ్రెయినేజీల నిర్మాణానికి గత ప్రభుత్వం టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.2.40 కోట్లు మంజూరు చేసింది. దీంతో మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డుల్లో 30 వరకు డ్రెయినేజీల నిర్మాణానికి మున్సిపాలిటీ అధికారులు, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు ప్రణాళికలు తయారు చేశారు. కాంట్రాక్టర్ ఆరు నెలల క్రితం పలు వార్డుల్లో డ్రెయినేజీల నిర్మాణం చేపట్టారు.

అసంపూర్తిగా నిర్మాణం..

డ్రెయినేజీల నిర్మాణ పనులను పర్యవేక్షించే పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారుల పనితీరుపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ప్రధానంగా సినిమా థియేటర్ ఏరియా, విద్యానగర్, ఎస్సీ బాలుర గురుకుల పాఠశాల ఏరియాలో నిర్మించిన డ్రెయినేజీలు నాసిరకంగా, ఎత్తు పల్లాలుగా, అస్తవ్యస్తంగా నిర్మించారని ఆయా కాలనీల ప్రజలు ఆరోపిస్తున్నారు. సినిమా థియేటర్ ఏరియాలో పాలిశెట్టి లింగయ్య, కొప్పుల రవీందర్‌రెడ్డి, కూరాకుల అంజయ్య ఇళ్ల వద్ద నూతనంగా నిర్మించిన డ్రెయినేజీలపై స్లాబ్‌లు (ర్యాంపులు) వేయకపోవడంతో వాహనదారులు, పాదచారులు రాకపోకలకు నానా అవస్థలు పడుతున్నారు. పులుసాని మల్లారెడ్డి ఇంటి వద్ద రెండు వైపుల నుంచి వస్తున్న డ్రెయినేజీలకు అనుసంధానంగా ఉన్న బాటపై స్లాబ్ వేయాల్సిన అవసరం ఉంది. ఎత్తుపల్లాలుగా డ్రెయినేజీ నిర్మించడంతో కల్వల భాగ్యమ్మ ఇంటి వద్ద మురుగు పేరుకుపోయింది. అదేవిధంగా ఎస్సీ గురుకుల పాఠశాల వీధిలో అసంపూర్తిగా నిర్మించిన కాల్వ పనులతో యాస సుధాకర్‌రెడ్డి ఇంటి వరకు మురుగు నిండిపోయింది. డ్రెయినేజీలను అసంపూర్తిగా నిర్మించడం, నత్తనడకన జరుగుతున్న పనులపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



ఎస్సీ గురుకుల పాఠశాల వీధిలో అసంపూర్తిగా ఉన్న డ్రెయినేజీ



మోత్కూరు ఎస్సీ గురుకుల పాఠశాల వీధిలో నిండి పోయిన డ్రెయినేజీ

రాకపోకలకు ఇబ్బంది

అసంపూర్తిగా నిర్మించిన డ్రెయినేజీలతో మురుగు భారీగా పేరుకుపోయి దోమలు వ్యాప్తి చెందుతున్నాయని ఆయా ప్రాంతాల వాసులు వాపోతున్నారు. గురుకుల పాఠశాలకు వెళ్లే దారిలో పురుగుల యాదగిరి ఇంటి నుంచి నక్క పద్మ ఇంటి వరకు డ్రెయినేజీ అసంపూర్తిగా నిర్మించారు. ప్రధాన రోడ్డుకు వెళ్లడానికి డ్రెయినేజీపై స్లాబ్ వేయకపోవడంతోపాటు గొయ్యి తవ్వి వదిలేశారు. దీంతో రాకపోకలకు తీవ్రంగా అంతరాయం ఏర్పడుతోంది. అసంపూర్తిగా ఉన్న డ్రెయినేజీ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆయా కాలనీల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

దుర్వాసన భరించలేకపోతున్నాం



అసంపూర్తిగా నిర్మించిన డ్రెయినేజీతో ఇబ్బందులు పడుతున్నాం. మా ఇంటి ఎదుట డ్రెయినేజీ ఎత్తు, ఒంపులుగా నిర్మించడంతో మురుగు పారకుండా నిలిచి దుర్వాసన వస్తూ దోమలకు స్థావరంగా మారింది. ఓ పక్క దుర్వాసన, మరో పక్క దోమలు దాడి చేస్తున్నాయి.

–కల్వల భాగ్యమ్మ, సినిమా థియేటర్ ఏరియా

జాప్యం వాస్తవమే



డ్రెయినేజీ పనుల నిర్మాణంలో జాప్యానికి కూలీల కొరత కొంత కారణం. పనులు త్వరితగతిన పూర్తయ్యే విధంగా కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటాం. అస్తవ్యస్తంగా నిర్మించిన డ్రెయినేజీలను గుర్తించి వాటితో ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులను పరిశీలించి పరిష్కరిస్తాం.

–సి.శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్, మోత్కూరు

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న వెంకట్రాములు

భువనగిరిటౌన్ : జూన్ 10న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 'గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు – సవాళ్లు ' అనే అంశంపై నిర్వహించనున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్ భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. కూలీల డిమాండ్ కు అనుగుణంగా పనులు కల్పించడం లేదన్నారు. తక్కువ మందికి పని కల్పిస్తున్నారని ఈ వారం పని కల్పించిన గ్రూపుకు తర్వాత వారంలో పని కనిపిస్తున్నారన్నారు. గ్రామంలో 20 పనులు మాత్రమే చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం చెప్పడం చాలా దారుణమన్నారు. రాష్ట్ర సదస్సులో జాతీయ ఉపాధిహామీ కార్మికులు, వ్యవసాయ కూలీలు, ఉపాధిలో పనిచేస్తున్న సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా, రాములమ్మ, జెల్లెల పెంటయ్య, గంగాదేవి సైదులు, అంజయ్య, స్వామి, చొక్కాకుమారి, సిలివేరు ఎల్లయ్య , కొండాపురం యాదగిరి , శ్రీనివాసరావు, పిట్ట రాములు , భిక్షపతి, బోయ యాదయ్య , అంజయ్య , టంటం వెంకటేష్ , ప్రసాదం విష్ణు పాల్గొన్నారు.

బిందు సేద్యంపై రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

మోత్కూరు : మండలంలోని బుజిలాపురం గ్రామంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో జైన్ ఇరిగేషన్ సిస్టమ్ లిమిటెడ్ సహకారంతో మంగళవారం బిందు సేద్యంపై క్షేత్ర స్థాయి శిక్షణ, అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారి నసీమా మాట్లాడుతూ బిందు సేద్య పద్ధతిలో ఎరువులని ఫెర్టిగేషన్ వెంచర్ ద్వారా ఏ విధంగా వాడాలో వివరించారు. ఆయిల్ ఫామ్ తోటల సాగు గురించి అబ్లేషన్ (పూల గుత్తులు తొలగించుట), నీటి యాజమాన్య పద్ధతులు, అధిక ఉష్ణోగ్రతల నుంచి రక్షణకు పచ్చిరొట్ట, ఎరువుల మల్చింగ్ విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ క్షేత్ర స్థాయి అధికారి మమత, జైన్ డ్రిప్ డీసీవో సురేష్, డీలర్ వెంకటేష్, సురేందర్, రైతులు ధనుంజయ్, ఉపేందర్‌రెడ్డి, రాజిరెడ్డి, మేరీ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



యాదగిరిగుట్టరూరల్ : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

యాదగిరిగుట్ట రూరల్: రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ వైటీ.వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మామిడాల బిక్షపతి, సహాయ కార్యదర్శి గొని ఎల్లయ్య, నాగరాజు, మురళి, సిద్దులు, బాలురెడ్డి, సిద్దేశ్వర్, అర్జున్, బాల మల్లేష్, రాజిరెడ్డి, సమరసింహారెడ్డి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



రాజాపేట : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

సకాలంలో విత్తనాలు అందించాలి

రాజాపేట : రైతులకు సకాలంలో విత్తనాలు అందించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల భిక్షపతి అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడాల సోమయ్య, అడవయ్య, సమదేవ్, మల్లేష్, స్వామి, అర్జున్, సిద్దేశ్వర్‌రెడ్డి, నర్సింహ రెడ్డి, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

వీర్ సావర్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి

మోత్కూరు : వీర్ సావర్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని బీజేపీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య అన్నారు. బీజేపీ మోత్కూరు పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో వీర సావర్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య, జిల్లా నాయకుడు గౌరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్‌రెడ్డి, జక్కా మోహన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు గూదె మధుసూదన్, ప్రధాన కార్యదర్శిలు చేకూరి మల్లేశం, రాదారపు మల్లేశం, నాయకులు ముత్తినేని తిరుమలేష్, జినుకల దశరథ, మామిడాల యాకేష్, బత్తిని సతీష్, నల్లపోగుల వెంకన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి పట్టణంలో..

భువనగిరి : పట్టణ కేంద్రంలో వీర్ సావర్కర్ జయంతిని మంగళవారం బీజేపీ పట్టణశాఖ ప్రధాన కార్యదర్శి రత్నపురం శ్రీశైలం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు నర్ల నర్సింగ్‌రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, కౌన్సిలర్ విజయ్‌కుమార్, నాయకులు సుర్వి శ్రీనివాస్‌గౌడ్, సంతోష్, మల్లికా, రాంప్రసాద్, కిషన్‌జీ, మహమ్మద్, కిరణ్, కార్తీక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి : సావర్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీజేపీ నాయకులు



మోత్కూరు : వీర సావర్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఏబీవీపీ ఆధ్వర్యంలో..

ఏబీవీపీ ఆధ్వర్యంలో వీర్ సావర్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక హైదరాబాద్ చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా సంగ్‌చాలక్ బాదం ప్రకాష్, తాడెం పాండు,ఏబీవీపీ విభాగ్ కన్వీనర్ సుర్వి మణికంఠ,మురళీ, పూస శ్రీనివాస్ పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కరించాలని ధర్నా



మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని 18వ వార్డులో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు ఆ వార్డుకు చెందిన పలువురు మహిళలు మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్‌కు తమ సమస్యను విన్నవించారు. స్పందించిన ఆయన వెంటనే ఆ వార్డుకు వాటర్ ట్యాంకర్‌ను పంపించారు. త్వరలో వార్డులో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వంగాల రమాకాంత్ రెడ్డి, కాసోజు సుగుణమ్మ, సత్తెమ్మ, మాదగోని వజ్రమ్మ, కురిమిద్దె నవ్య, వసంత, అరుణ, వంగాల పద్మ, శాంతి, కందుకూరి సుశీల పాల్గొన్నారు.

ఘనంగా నందమూరి తారకరామారావు జయంతి



రామన్నపేట : ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరి : పట్టణం కేంద్రంలో టీడీపీ ఆధ్వర్యంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టీడీపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు బచ్చు శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దూసరి చంద్రశేఖర్‌గౌడ్, పార్లమెంటరీ కార్యదర్శి మాటూరి శ్రీనివాస్, ఆరెపల్లి రాము,సిరికొండ సైదులు,బర్ల యాదిరెడ్డి, ఇటుకల స్వామి, దాసరి కృష్ణ,సంతోష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్రకార్యదర్శి నకిరేకంటి గణేష్, తెలుగుయువత మండల అధ్యక్షుడు మీర్జా ఫజల్‌బేగ్ మాజీసర్పంచ్ తాళ్లపల్లి సత్తిరెడ్డి, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు అయిటిపాముల పెద్దులు నర్సింహ, గంజి రంగయ్య, రవిందర్, రాజేష్, తాటిపాముల రాజు, కుర్మ మహేందర్, కాట్రేగు సంజీవ, మహేష్, ఎడ్ల సురేందర్‌రెడ్డి, ఆవనగంటి మల్లేష్, గోదుమల సోమయ్య, పోచబోయిన జంగయ్య, కర్రె రమేష్, ఎస్. యాదయ్య, నరేష్, ప్రదీప్, బండ్ల హరీష్ పలువురు నాయకులు తదతరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను మంగళవారం టీడీపీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తొలిసారిగా టీడీపీ జెండాను తీసుకువచ్చిన సామిడి రాఘవరెడ్డి, బడుగు శ్రీరాములు, గంగాపురం దశరథ, మసనం ఉమామహేశ్వర్‌లను సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బడుగు లక్ష్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం, అశోక్, నల్ల పర్వతాలు, గుమ్మడి అంజిరెడ్డి, పాశం రఘుపతి, యాట వెంకటేశం, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, సుంకరి జంగయ్య, ముత్యాల పాపిరెడ్డి, గోవిందాచారి, తడక కోటేశ్వర్, తొర్పునూరి శ్రీను, ఐలయ్య, కృష్ణయ్య, కందాల జంగారెడ్డి, జంగయ్య, నర్సింహ్మా, గణేష్, రాజు, కృష్ణతేజ తదితరులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లిలో..

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ఎన్టీఆర్ మహాజన సంఘం ఆధ్వర్యంలో దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చౌరస్తాలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గునిగంటి మల్లేశ్, పోతగల్ల దానయ్య, రామిడి జంగారెడ్డి, ఇబ్రహీంపట్నం అంజయ్య, చేరాల నర్సింహ, భారత భూషణం, వలందాసు బక్కయ్య, పగడాల సత్యనారాయణ, సీత కృష్ణ, బైరు లక్ష్మయ్య, చెడుదూపు జానకిరాం, గిరివాసు, సీత సత్యనారాయణ, సీత నర్సింహ, భోగ రఘు, కొండమడుగు మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోది వంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతిని మంగళవారం టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ అవ్వారి సుబ్బారావు, నీళ్ల దంగయ్య, కాటేపల్లి వెంకటేష్, నర్రి నర్సింహ్మా, భగవంత్, అందయ్య,సత్తయ్య, భిక్షపతి, జోష్‌బాబు, మల్లారెడ్డి పాల్గొన్నారు.

గుంటిపల్లి సౌమ్య కుటుంబానికి పరామర్శ

యాదగిరిగుట్ట: అమెరికాలోని ఫ్లోరిడాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని యాదగిరిపల్లికి చెందిన గుంటిపల్లి సౌమ్య కుటుంబాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మంగళవారం పరామర్శించారు. అమెరికా నుంచి సౌమ్య మృతదేహాన్ని వీలైనంత త్వరగా ఇండియాకు తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. అమెరికాలోని తానా సొసైటితో మాట్లాడినట్లు తెలిపారు. అదేవిధంగా సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యుడు కృష్ణ, బండి జంగమ్మలు సైతం సౌమ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు

చెరువులకు హద్దులు గుర్తించాలి

రామన్నపేట : మండలకేంద్రంలోని చెరువులకు హద్దులు గుర్తించాలని మత్స్య పారిశ్రామిక సహకారసంఘం అధ్యక్షుడు కందుల హన్మంత్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. కొమ్మాయిగూడెం పెద్దచెరువును ఆనుకుని భూమి ఉన్న రైతులు చెరువుశిఖం భూములను ఆక్రమించు కుంటున్నారని ఆరోపించారు. ఆయనవెంట కార్యదర్శి పిట్టల మత్స్యగిరి, మీనమ్మ, బచ్చ రాములు, యాట గణేష్, వెంకటేశం ఉన్నారు.

జీలుగ విత్తనాలు అందజేయాలి

గుండాల : రైతులకు కావాల్సిన జీలుగ విత్తనాలను తక్షణమే అందించాలని సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం సకాలంలో జీలుగ విత్తనాలు అందించక పోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపా రు. వానా కాలం సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమున్న మేరకు సబ్సిడీపై విత్తనాలు అందించాలని కోరారు.

నంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్ చేస్తాం

భువనగిరి క్రైమ్ : నంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తామని పట్టణ సీఐ సురేష్ కుమార్ అన్నారు. భువనగిరి పట్టణంలోని వినాయక చౌరస్తా వద్ద మంగళవారం వాహనాల తనిఖీ చేపట్టారు. నంబర్ ప్లేట్ సరిగా లేని 12 వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇటీవల కాలంలో చైన్‌స్నాచింగ్‌లు, దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వాహన యజమానులపై కేసు చేస్తామన్నారు. తనిఖీల్లో పట్టణ ఎస్సై నాగరాజు, ఏఎస్ఐ వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, కానిస్టేబుల్ చంద్రశేఖర్, వినోద్, శ్రీనివాస్, సంజీవ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలోని ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం వాహనాల తనిఖీని చేపట్టారు. సరైన ధృవీకరణ పత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జైలు శిక్షతో పాటు జరిమానా తప్పదన్నారు. తనిఖీల్లో పలువురు పోలీస్ సిబ్బంది ఉన్నారు.



భువనగిరి క్రైమ్ : వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

చెరువుల్లో మట్టి మాయం

- యథేచ్ఛగా మట్టి అక్రమ రవాణా
- పట్టించుకోని అధికారులు

రాజాపేట : మండలంలోని నెమిల, బేగంపేట గ్రామాల్లోని చెరువుల నుంచి మట్టిని ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా ట్రాక్టర్లలో ఇటుక బట్టీలకు తరలిస్తూ కొందరు అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. మట్టిని తరలించడానికి మైనింగ్, ఐబీ అనుమతులు తీసుకోవాల్సి ఉన్నా అవేమీ తమకు పట్టనట్లుగా మట్టి మాఫియాదారులు వ్యవహిస్తున్నారు. దీనివల్ల పంచాయతీలకు వచ్చే ఆదాయానికి గండి పడతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మండలంలోని బేగంపేట గ్రామంలోని చెరువు లో వారం రోజుల క్రితం జేసీబీలు పెట్టి వందల ట్రిప్పుల మట్టిని తరలించారు. ఈ విషయమై స్థానిక రైతులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి. ఇదిలా ఉండగా మండలంలోని నెమిల క్రాసింగ్ వద్ద గల చెరువు నుంచి గత రెండు రోజులుగా రాత్రి వేళల్లో ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తున్న అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కాగా మంగళవారం ఐబీ అధికారులు చెరువు పరిశీలనకు వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మట్టి తరలింపుపై ఐబీ ద్వారా కానీ మైనింగ్‌కు ద్వారా కాని ఎలాంటి అనుమతి పొందలేదని మట్టి తరలించిన సదరు వ్యక్తిపై చర్యలు తీసుకుంటున్నామని ఐబీ ఏఈ విజయ్ తెలిపారు.



నెమిల గ్రామంలో ఓ ఇటుక బట్టి సమీపంలో డంపుచేసిన చెరువు మట్టి



నెమిల గ్రామంలోని చెరువులో తోడిన మట్టి

మందుబాబులకు అడ్డాగా ప్రభుత్వ పాఠశాల

రాజాపేట : పాఠశాలను సైతం మందుబాబులు వదలడం లేదు. మండలంలోని కుర్రారం ఉన్నత పాఠశాల పోకిరీలకు నిలయంగా మారింది.పాఠశాల ఆవరణలో రాత్రివేళల్లో మద్యం తాగి ఖాళీ సీసాలను, తినుబండారాల ప్యాకెట్లను వదిలేస్తుండడంతో పాఠశాల ఆవరణ అపరిశుభ్రంగా తయారైంది. వేసవికాలం కావడంతో పాఠశాలల వైపు సంబంధిత అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో ఇలాంటి పరిస్థితులు దారితీస్తున్నాయని పలువురు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



పాఠశాల ఆవరణలో తాగి పడేసిన మద్యం సీసాలు

ట్రాఫిక్ ఇబ్బందులు

రామన్నపేట : మండలకేంద్రంలో సుభాష్ సెంటర్ నుంచి కుమ్మరివాడ వరకు గల రోడ్డు వెంట అడ్డగోలుగా వాహనాలు నిలుపుతుండడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. ఓ వైపు రోడ్డు విస్తరణలో భాగంగా డ్రెయినేజీ నిర్మాణ పునులు జరుగుతుండడం, దుకాణాలు హోటళ్ల వద్దకు వచ్చే వారు తమ వాహనాలను అడ్డగోలుగా రోడ్డుపై పార్కింగ్ చేస్తుండడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. పోలీసులు స్పందించి వాహనాలు రోడ్డుపై పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



రామన్నపేట : నడిరోడ్డుపై పార్కింగ్ చేసిన వాహనాలు